# మనస్థాపంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



16లో..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 26 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 16

# మోదీజీని ఆశీర్వదించండి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్: మోదీని ఆశీర్వదించండి తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారని ఉత్తరా ఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్నారు. గురువారం వరంగల్ పార్లెమెంట్ నియోజకవర్గ బిజేపి అ భ్యర్థి అరూరి రమేష్ నామినేషన్ ర్యాలీలో ఉత్తరా ఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ ధామి మాట్లాడుతూ దేశంలోనే దైవ భూమి అయినటువంటి ఉత్తరాఖండ్ నుండి వరంగల్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరూరి రమేష్‌కి

మిగతా 2లో..

- తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారు
- మోడీ నాయకత్వంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భారత దేశం
- మోదీ జీ మూడోసారి ప్రధాన మంత్రి కావడం ఖాయం
- ఆరూరి రమేష్‌ను గెలిపించి మోడికి వరంగల్ ఎంపి స్థానం బహుమతిగా అందించండి
- ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి
- రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలన్నీ అబద్దాలే
- వరంగల్ బిజేపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్





# కాంగ్రెస్‌లో చేరిన మేయర్ గుండు సుధారాణి

## బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

2 లో



# పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్

మే 2న నోటిఫికేషన్

మే 9వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ

మే 27వ తేదిన పోలింగ్

2లో..

# నామినేషన్ల జాతర

వరంగల్ పార్లమెంట్ స్థానానికి 89 నామినేషన్లు



2 లో





## ముగిసిన ఎన్నికల నామినేషన్ల పర్వం




మహబూబాబాద్,టౌన్ ,ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూ బాబాద్ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ల సమయం గురువారంతో ముగిసిందని జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చివరి రోజు వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కలిసి 9 నామినేషన్లు దాఖలు చేశారని మొత్తంగా గాను(17)మంది అభ్యర్థులు,(24) సెట్లు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన మేయర్ గుండు సుధారాణి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల సమయంలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తాజాగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి గురువారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ మేరకు హైదరాబాద్ లో మేయర్ గుండు సుధారాణి కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కోదండ రెడ్డి, జగ్గారెడ్డి సమక్షంలో జగ్గారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. గత నెల రోజులుగా గుండు సుధారాణి బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటంతో కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఊహాగానాలు వినిపించాయి. రెండు రోజుల క్రితం వరంగల్‌లో జరిగిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశాల్లోనూ మేయర్ పాల్గొనలేదు. కేటీఆర్‌కి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో కూడా ఆమె ఫోటో ఎక్కడ కనిపించలేదు. వాస్తవానికి గుండు సుధారాణి గత కొద్ది రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ని కలిశారు. ఈ సమయంలో నే మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమైందన్న వార్తలు వినిపించాయి. కొద్ది రోజులగా ఆమె చేరికపై సస్పెన్స్ కొనసాగా గురువారం పార్టీ మారడంతో ఊహాగానాలు నిజమయ్యాయి.

## నామినేషన్ల జాతర

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియల భాగంగా వరంగల్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి చివరి రోజు గురువారం 58 మంది అభ్యర్థులు 89 నామినేషన్లు దాఖలు చేశారని రిటర్ని అధికారి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.

# మోదీజీని ఆశీర్వదించండి

మొదటి పేజీ తరువాయి..

మద్దతు తెలియచేయడానికి ఇక్కడి వచ్చినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి , ఆరూరి రమేష్ కి మద్దతు తెలియచేస్తు వీరిని ఆశీర్వదించడానికి ఇంతటి 45 డిగ్రీల ఎండలో ఇక్కడికి విచ్చేసిన మీ అందరికి హృదయ పూర్వక స్వాగతం , అభినందనలు అని తెలిపారు. ఇక్కడ కిలో మీటర్ వరకు మండుటెండలో నిల్చున్న మీ అందరినీ చూస్తుంటే ఆరూరి రమేష్ ఘన విజయంతో పార్లమెంట్ సభ్యులుగా గెలవడం ఖాయమని స్పష్టం అవుతుందని చెప్పారు. మనందరికి తెలుసు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నరేంద్రమోదీ పాలనలో ప్రపంచంలో భారత దేశం గౌరవాన్ని పేరు ప్రఖ్యాతులు , ప్రతిష్ట ను ప్రధాని మోదీ పెంచారని అన్నారు. మోదీ జీ ని ఆశీర్వదించండి తెలంగాణ సంక్షేమాన్ని మోదీ జీ చూసుకుంటారని చెప్పారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్ల లో విజయం సాధిస్తామని , మోదీ జీ మూడోసారి ప్రధాన మంత్రి కావడం ఖాయమన్నారు. కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి ఆరూరి రమేష్ ను అఖండ మెజారిటీతో గెలిపించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి వరంగల్ ఎంపి స్థానంను బహుమతిగా అందించాలన్నారు

### రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలన్నీ అబద్దాలే : ఆరూరి రమేష్

సీఎం రేవంత్ రెడ్డి చేసినఆరోపణలన్నీ అబద్ధాలేనని వరంగల్ బిజెపిఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. నేను భూములు లాక్కున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి నిరూపించాలని, లేకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భూ కబ్జాల పై నీ దగ్గర ఆధారాలుంటే తీసుకొని రా రేవంత్ రెడ్డి నువ్వు నిరూపిస్తే నా ఆస్తి మొత్తం ప్రజలకు దానం చేస్తానన్నారు. అజ్ఞానం , పరిపక్వత లేని భాషతో సీఎం రేవంత్ రెడ్డి మ డికొండ సభలో మాట్లాడాడని కనీసం అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వడం తెలంగాణ ప్రజల దురదృష్టమన్నారు. మోడీని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదన్నారు. అబద్దాలు, మోసాల పునాదుల పై రేవంత్ రెడ్డి సీఎం అయ్యావు రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకో అని పేర్కొన్నారు.



ప్రపంచం మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ నువ్వు కనీసం నీ పార్టీ నేతలు కూడా మెచ్చని వ్యక్తి వి అన్నారు. వరంగల్ నగరానికి స్మార్ట్ సిటి ఉదయ పథకం అమృత పథకం ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. గిరిజన యూనివర్సిటి సమ్మక్క సారక్కగా నామకరణం చేసి మరి ప్రారంభించామని చెప్పారు. రేవంత్ రెడ్డి చెప్పే అబద్దాలు మరోసారి మోస పోవడానికి వరంగల్ ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. అనంతరం ఈటల రాజేందర్ రాజ్య సభ సభ్యులు లక్ష్మణ్, మాజీ ఎంపి గరికపాటి మోహన్ రావు లు మాట్లాడారు. కార్యక్ర మంలో మార్తినేని ధర్మారావు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రావు పద్మ , గంటా రవికుమార్, నిషిధర్ రెడ్డి, ప్రదీప్ రావు, కీర్తి రెడ్డి, మురళీధర్ రావు , బిజేపీ జాతీయ, రాష్ట్ర, జిల్లా , మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్

హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్: వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ( పట్టభద్రుల) నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్ ఎన్నికల సంఘం విడుదల చేసింది. మే 2 నోటిఫికేషన్, మే 9వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ , మే 10, నామినేషన్ల పరిశీలన, 13న ఉప సంహరణకు చివర తేది అని ఎన్నికల సంఘం పేర్కొంది. మే 27వ తేదిన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, జూన్ 5న కౌంటింగ్ అని అధికారులు తెలిపారు.

# ఇండియా కూటమి అభ్యర్థికే సిపిఎం మద్దతు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్

జనగామ ఏప్రిల్ 25 మేజర్ న్యూస్: దేశంలో బిజెపి ప్రమాదకరంగా మారిందని. మతోన్మాద బిజెపిని ఓడించడానికి ఇండియా కూటమి అభ్యర్థికే సిపిఎం మద్దతు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం లో పార్లమెంటు నియోజకవర్గం శివం గార్డెన్లో నిర్వహించారు,ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకుకనూ రెడ్డితో అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ ఈ పదేళ్ల కాలంలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు జాతీయ బ్యాంకుల్లో తీసుకున్న రుణాన్ని బీజేపీ మాఫీ చేసిందని. దీంతో ప్రభుత్వ రంగ బ్యాంకులో దివాలా తీసాయని. బిజెపి కార్మిక ప్రజావ్యతిరేక విధా విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజాసంఘాలను నిర్బంధిస్తుందని.ఒకే దేశం ఒకే చట్టం ఒకే ప్రభుత్వం వంటి నినాదాలతో దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి కి విఘాతం కలిగిస్తుంది అన్నారు. దేశంలో కార్మికులు శ్రమజీవులు మధ్యతరగతి ప్రజా సమస్యల పరిష్కారంలో బిజెపి ఘోరంగా విఫలమైందని. ఈ స్థితిలో ప్రజల దృష్టి మళ్లించేందుకు కుల మత ప్రాంతీయ వైశాల్యాలను రెచ్చగొడుతూ. ఇతర మతాల పట్ల విద్వేషాలు రెచ్చగొడుతూ. ఆర్ఎస్ఎస్. సంఘ పరివార్ శక్తులు భావోద్వేగాలను ప్రజల్లోకి విస్తరింప చేస్తున్నాయని. మనువాద సిద్ధాంతాన్ని గొప్పగా భావించి మహిళలను చదువుకోవద్దని. ఉద్యోగాలు చేయొద్దని. దుర్మార్గంగా మాట్లాడుతూ.దళిత గిరిజన మైనార్టీ తరగతులపై ముక్కుమూడిగా దాడులు జరుగుతున్నాయని. ఉత్తరప్రదేశ్ తో సహా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారాలు దాడులు పెరిగాయి అన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఎలక్టోరల్ బండ్ల




వివరాలు వెల్లడించాలని ఆదేశించిన తర్వాతనే బిజెపి బాగోతం బయటపడిందని. మొత్తం బాండ్లల్లో 8. 262 కోట్లు. కేవలం బిజెపి ఖాతాలోనే జమ కావడంతో తీవ్ర విమర్శలను ఎదుర్కొందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు సామాన్యులకు శతకోటీశ్వరులకు మధ్య పోటీగా జరుగుతున్నాయని కార్మిక వర్గానికి ప్రజలకు బిజెపి మోసపూరిత వాగ్దానాలు ప్రలోభాలు బావో ద్వేగాలకు గురికాకుండా ఉండాలని. మతోన్మాద కార్పొరేట్ బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించాలని. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, పొదల నాగరాజు, ఎండి షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, గంగాపురం మహేందర్, సాదం రమేష్, నాయకులు గుండబోయిన రాజు, సోమ అశోక్ బాబు,సోమసత్యం, గోసాంగి శంకరయ్య, కాసాని పుల్లయ్య, నర్సమ్మ ,కలమ్మ, లక్ష్మి, ముసుకు ఇంద్రారెడ్డి, తోటరాజు, బొడ్డు కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో బుగ్గిపాలు అవుతున్న హరితహారం మొక్కలు




### లక్షల్లో ప్రజాధనం వృధా
### నిర్లక్ష్యపు నీడలో సంబంధిత అధికారులు
### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పర్యావరణ ప్రేమికులు

కన్నాయిగూడెం, ఏప్రిల్ 25(మేజర్ న్యూస్ సూర్య): మండల అధికారులు, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన హరితహారం మొక్కలు అగ్గికి ఆహుతి అవుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని రాజన్నపేట గ్రామపంచాయతీలో వర్షాకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నాటిన మొక్కలు మంటల్లో కాలి బుగ్గి పాలవుతున్నాయి. మండల కేంద్రం నుంచి రాజన్నపేట వెళ్లే రహదారి గుండా గత నాలుగు రోజులుగా రైతులు మిర్చి పంట అయిపోగానే ఎండు గడ్డిని కాల్చి వేయడం జరుగుతుంది. దీంతో పంట చేనుల నుంచి మంటలు గాలి వ్యాప్తికి హరితహారం మొక్కలకు అంటుకోవడం జరుగుతుంది.మండల కేంద్రానికి కూతవేటు దూరంలో రహదారి వెంట గత





కొన్ని రోజులుగా హరితహారం చెట్లు తగులబడుతున్నా సంబందించిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.మండల కేంద్రం నుంచి రాజన్నపేట గ్రామపంచాయతీకి ప్రతిరోజు పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారులు ఈ రహదారి గుండానే ప్రయాణం చేయాలి. ప్రతి రోజు అగ్గి దాటికి మొక్కలు కాలిపోతున్న కూడా అధికారులకు కనిపించకపోవడమే ఏంటని పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు రోజు డ్యూటీకి వస్తున్నారా, వస్తే అధికారుల కళ్ళకి అగ్గిపాలవుతున్న పచ్చని చెట్లు కనిపించడం లేవా లేదా జిల్లా అధికారులకి తప్పుడు సంకేతాలు పంపుతున్నారా అనే సందేహాలు మండల వ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి. హరితహారం మొదటి విడత, రెండవ విడత, మూడవ విడత అని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పచ్చని పల్లెల్లో హరితహారంతో హరితవిప్లవంగా మార్చాలని చేసిన ఫలితం అధికారుల నిర్లక్ష్యం కారణంగా బుగ్గిపాలు కావడం జరుగుతుంది.

## రోడ్ మధ్యలో విద్యుత్ స్తంభాలు

### పొంచివున్న ప్రమాదం

గీసుగొండ (మేజర్ న్యూస్ సూర్య)ఏప్రిల్ 25: గీసుగొండ మండలంలోని





వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి లోని జాన్ పాక్ వద్ద విద్యుత్ స్తంభాలు రోడ్ కు మధ్యలో ప్రమాదకరంగా ఉండటంతోవాహనదారులు భయాందోళకుగురవుతున్నారు. పలు సందర్భాల్లో ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు తెలిపారు.అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాలను అక్కడి నుండి తొలగించాలని కోరుతున్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ఇనుగుర్తి విద్యార్థిని మాంకాలి ఐశ్వర్య

**ఆజ్కీఇ ద్వితీయ సంవత్సరంలో మాంకాలి ఐశ్వర్య కు 943/1000**

**గ్రామస్తులు డాక్టర్ గా పేద ప్రజలకు సేవ చేసేలా చదవాలిన్నారు**



ఇనుగుర్తి ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి గ్రామానికి చెంది న మాంకాలి యాలాద్రి కుమార్తె మాంకాలి ఐశ్వర్య వరంగల్ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం పూర్తి చేయగా నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు గానూ 943 మార్కులతో రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభ కనబర్చడం జరిగింది. ఈ సందర్భంగా ఐశ్వర్య ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుల బృందం మరియు ఇనుగుర్తి గ్రామస్తులు, తన కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో డాక్టర్ గా పేద ప్రజలకు సేవ చేసేలా మరింతగా శ్రమించాలన్నారు

## పేదకుటుంబానికి చేయూత



గీసుగొండ (మేజర్ న్యూస్ సూర్య): ఖిలావరంగల్ మండలంలోని బొల్లికుంట గ్రామనికి చెందిన నిరుపేద కుటుంబం నాగపూరి సరోజన ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతిచెందారు. మృతురాలికి ఇద్దరు కూతుర్లు , కుమారుడు ,కోడలు ఉన్నారు. కాగా గతంలో భర్త,కుమారుడు మరణించారు.ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకులు అల్లం బాలకిశోర్ రెడ్డి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని గీసుగొండ రిపోర్టర్ విష్ణుచందర్ ద్వారా అందచేశారు.

## సీఐ ఆధ్వర్యంలోకమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

### వెంకటాపురం సిఐ బండారి కుమార్



వెంకటాపురంవెంకటాపురం నూగూరు మార్చి 25 మేజర్ న్యూస్ : సూర్య ములుగు జిల్లా వెంకటాపురం మండలం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో బోధపురం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సీఐ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయం గనుక ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అలాగే ఎటువంటి సమస్య వస్తే వెంటనే 100 కాల్ చేయగలరని ముఖ్యంగా గ్రామంలో యువకులు, విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని గంజాయి, గుట్కా,గుడుంబా , గ్యాంబ్లింగ్ లాంటి వాటి దూరంగా ఉండాలని అనుమానిత వ్యక్తులు గ్రామ పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను సిఐ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలు బాగా క్యాంప్ ఎస్సై కే తిరుపతిరావు సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బల్విందర్ సింగ్ సివిల్, సిఆర్పిఎఫ్ బృందాలు పాల్గొన్నారు.



## ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు



తొర్రూర్ ఏప్రిల్ 25.మేజర్ న్యూస్ (సూర్య) : రోడ్డు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో పెద్దవంగర మండలం వడ్డే కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని. రమాదేవి శ్రీనివాస్, తంగళ్ళపల్లి .మల్లికార్జున చారి, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ వీరితోపాటు 25 మంది టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల. ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల. హరిప్రసాద్ మండల అధ్యక్షులు మద్దసాని .సురేష్, ఉపాధ్యక్షులు మురళి ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు యూత్ నాయకులు సోషల్ మీడియా సభ్యులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించండి మలేరియాను పారదొలండి డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్




వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ సూర్య: పరిసరాల పరిశుభ్రతను పాటించి మలేరియాను దేశం నుండి పారదోలాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 నాటికి మలేరియా రహిత ప్రపంచాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ తెలియజేశారు. దోమల వలన మలేరియా బోదకాలు లాంటి జబ్బులు సోకే అవకాశం ఉన్నందున ప్రజలు ఇండ్లలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని కొబ్బరి బోండాలు, పాత టైర్లు, లాంటి ఇతర వస్తులలో వర్షపు నీరు చేరుకొని దోమలకు ఆవాసంగా మారే అవకాశం ఉన్నందున వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిషిత, డాక్టర్ చందన, పిహెచ్ ఎన్ ఓ శోభ, ఫార్మసిస్ట్ రాజమణి, ఎన్ సి డి స్టాఫ్ నర్స్ రజిత, ఎల్ టి కృష్ణ, ఏఎన్ఎం సూర్యకాంతం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేద్దాం




**- ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రై డే కార్యక్రమం**

**- వైద్యాధికారి గూగులోతు రవి**

మరిపెడ,ఏప్రిల్ 25,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేద్దాం అనే నినాదం తో గురువారం మలేరియా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.అనఫిలిస్ అనే దోమలు కుట్టడం వలన మలేరియా జ్వరాలు వస్తాయని గ్రామాలలో ప్రతి ఒక్కరికి పరిసరాల పరిశుభ్రత పై అవగాహనా చేయలని ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని,మురుగు నీళ్ల నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేసి దోమలు లార్వా లు పెరగకుండ అవగాహనా కల్పించాలన్నారు.ఎవరైనా జ్వరాలు వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించి వెంటనే రక్త పరీక్షలు చేపించి మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంత కుమారి,హెల్త్ సూపెర్వైసోర్ వెంకటేశ్వర్లు, కృష్ణ,సుధాకర్, సుదర్శన్,శోభరాణి, లక్ష్మి, సాయిశ్రీ,సిరి,ఏఎన్ఎంఎస్ శ్రీదేవి, స్వప్న,అనిత, సోములు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట.ఏప్రిల్ 25(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఇలంద. వర్ధన్నపేట గ్రామాలకు చెందిన పొన్నం గణేష్,వరుణ్ తేజ్, రనిల్,సిద్ధులు బుధవారం రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెంది పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఎంజీఎం ఆసుపత్రికి గ్రామస్థులు తరలించగా ఎంజీఎం ఆసుపత్రి కి వెళ్లి కన్నీటిపర్యంతం అవుతున్న మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతులకు నివాళులు అర్పించిన మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఈ కార్యక్రమంలో ,మాజీ శాసన సభ్యులు,వన్నాల శ్రీరాములు డాక్టర్ టీ.రాజేశ్వరరావు రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# 15 స్థానాల్లో కాంగ్రెస్ విజయభేరి

**ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ**

**రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవుతారు**

**పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ సముద్రంలో కలవడం కాయం**

**ఇనుగుర్తి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి**

ఇనుగుర్తి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ ( సూర్య): ఆగస్టు 15 లోపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తాడని, రైతు బాంధవుడుగా చరిత్రలో నిలిచిపోతాడని, మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఇనుగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీలు ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్నాయని, ఎన్నికల అనంతరం మిగిలిన హామీలు కూడా అమలు చేస్తామని, ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం చేయాలో అర్థం కాక బస్సు యాత్ర పేరుతో నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కెసిఆర్ కేటీఆర్ హరీష్



రావుల పదేళ్ల ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలే చోటుచేసు కున్నాయని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగిస్తుందని, ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీని ప్రజలు సముద్రంలో కలుపుతారని అన్నారు. రాష్ట్రంలోనే అన్నింటికంటే మహబూబాబాద్ పార్లమెంటు లో రెండు లక్షల మెజారిటీతో అభ్యర్థి బలరాం నాయక్ ని గెలిపించి తీరుతామన్నారు. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనే నని స్పష్టం చేసారు.

# కడియం కావ్య గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి

రాయపర్తి ఏప్రిల్ 25 (మేజర్ న్యూస్ సూర్య): వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి కోరారు గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల ముఖ్య కార్యకర్తల తో ఎమ్మెల్యే యశస్వి రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోప్రజా రంజక పాలన కొనసాగిస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు మండలంలోని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సోనియాగాంధీ ఆధ్వర్యంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ



అందించి కావ్య గెలుపును కాయం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాలకుర్తి దేవస్థానం కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు నాయకులు మాచర్ల ప్రభాకర్ రెంటాల గోవర్ధన్ రెడ్డి పెండ్లి మహేందర్ రెడ్డి కృష్ణారెడ్డి మంద యాకోబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాధిక కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూర్ ఏప్రిల్ 25. మేజర్ న్యూస్ (సూర్య) : మహబూబాబాద్ జిల్లా తోరూర్ మండలం జీకే తండా అమ్మాపురంకు చెందిన గుగులోతు రాధిక రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దయాకర్ రావు వెంట తొర్రూర్ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ గెలుపుకై మే 3న నిర్వహించే ఎన్నికల సభను జయప్రదం చేయాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ సిపిఐ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ గెలుపుకై మహబూబాబాద్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మే 3 ఎన్నికల సభను నిర్వహిస్తున్నట్లు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు తెలిపారు. పెరుగు కుమార్ అధ్యక్షతన సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం వీరభవన్ లో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మహబూబాబాద్ ఎన్నికల ఇన్చార్జి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మే 13న జరుగుతున్న ఎన్నికల్లో సిపిఐ శ్రేణులంతా బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చేస్తున్నట్టు వారు తెలిపారు అందుకే మే 3 న ఎన్నికల సభ నిర్వహిస్తున్నట్లు శాసనసభ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకురావడానికి సిపిఐ శ్రేణులు విశేషంగా కృషి చేశారని వారు తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించడానికి ఇండియా కూటమిని అధికారంలోకి తేవడానికి సిపిఐ శ్రేణులు కృషి చేస్తారని దేశంలో మోడీ గ్రాఫ్ తగ్గిపోయిందని ఇండియా కూటమి అధికారంలోకి రావడం తథ్యమని పిలుపునిచ్చారు. మానుకోట అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు నల్లేరు మీద నడకేన్ని సీతారాం నాయక్, మాలోత్ కవిత ఈనాడు ఉక్కు పరిశ్రమ కావాలని అడిగిన దాఖలాలు లేవు అన్నారు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుదామని చూస్తున్నారన్నారని వారిని డిపాజిట్లు గల్లంతయ్యేలా ఓడించాలని పిలుపునిచ్చారు మే 3 జరిగే సిపిఐ ఎన్నికల సభకు సిపిఐ రాష్ట్ర




కార్యదర్శి శాసనసభ పక్ష నేత కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంట్ అభ్యర్థిబలరాం నాయక్, మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సిపిఐ శ్రేణులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి, నల్ల సుధాకర్ రెడ్డి కట్టబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, రంగాచారి చింతకుంట్ల వెంకన్న, వరిపల్లి వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, నెల్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డెయిరీ సైన్స్‌లో వికసించిన 'సుమ'

## జిల్లా మూడో ర్యాంకు సాధించిన విద్యార్థిని



మహబూబాబాద్,టౌన్ ,ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ (సూర్య): సాధారణ ఇంటర్మీడి యట్ కోర్సులకు భిన్నంగా తాను ఎంతో ఇష్టపడి ఎంచుకున్న డెయిరీ సైన్స్ కోర్సులో మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక సేవకురాలు, జంతు ప్రేమికురాలు, నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు మహ్మద్ సుమ జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించింది. నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డెయిరీ సైన్స్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసిన సుమ బుధవారం విడుదలైన ఫలితాల్లో 477/500 మార్కులు సాధించింది. ఇదిలా ఉండగా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన గునిగంటి శివ 483, నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన వెన్నం రవళి 481 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాస రెడ్డి, డెయిరీ లెక్చరర్ కొత్త సుభాష్, అధ్యాపకులు ఎం. ప్రకాష్ బాబు, బంటు కవిరాజ్, డి. యాకన్న, కె. సతీష్, ఎల్. మహేందర్, కె. రఘురాం అభినందించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



వర్ధన్నపేట.ఏప్రిల్25(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామానికి చెందిన పొన్నాల అనిల్ కుమార్, సింధు, వరుణ్ తేజ్, గణేష్ ఇంటర్ విద్యార్థులు అయిన నలుగురు స్నేహితులు ఇల్లంద గ్రామంలోని రాజన్న గుడి వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోగా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న మృతదేహాలకు నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## మలేరియా రహిత సమాజాన్ని నిర్మించాలి

### గీసుగొండ మండల వైద్యాధికారి అర్చన



గీసుగొండ ( మేజర్ న్యూస్ సూర్య ) మండలకేంద్రం లో ప్రపంచ మలేరియా దినోత్సవాన్నిపురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు మండల పరిధిలోని అన్ని ఉపకేంద్రాల వద్ద ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి అర్చన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని,ప్రతి మంగళవారం ,శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అర్చన, సి హెచ్ ఓ మధుసూదన్ రెడ్డి, సూపర్ వైజర్స్ కిరణ్ కుమార్, స్వరూప, అన్ని ఉపకేంద్రాల డాక్టర్లు, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాధవరావుపల్లి అంగన్వాడీ కేంద్రంలో

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



గణపురం ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలో నిమాధవ రావుపల్లి అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థుని విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆకుల దివ్య, ఆశ వర్కర్ ఎన్ మమత లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## చిర్రగోని సారయ్య దశదినకర్మ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం



ఇనుగుర్తి ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మాజీ మండలాధ్యక్షుడు చిర్రగోని సారయ్య దశదినకర్మ సందర్భంగా కోమటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం తెలిపి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండదండగా ఉంటాం అదేవిధంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,ఉమ్మడి గ్రామ పార్టీల అధ్యక్షులు రావుల మల్లేశం, బానోత్ వీరు,రామావత్ కీమా,మాజీ సర్పంచులు ఇస్లావత్ బాలు, గుగులోతు ఖీమా, నాయకులు గోసుల యాకయ్య,ఉమ్మగాని ప్రభాకర్, నిమ్మల వెంకన్న,గుగులోత్ మహేందర్, ఆరెందుల రాజు,కన్నబోయిన వెంకన్న, మల్లామ్ యాకయ్య, మట్టి వెంకన్న, నునవత్ శ్రీను,బాణోత్ శంకర్, ఇస్లావాత్ లాలూ, ఇస్లావత్ లచిరామ్, మేకల బ్రమ్మం, తధితారులు పాల్గొన్నారు.

# రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన అరూరి

వర్ధన్నపేట.ఏప్రిల్25(మేజర్ న్యూస్ సూర్య); వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థిగా రెండో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు రాజేశ్వర్ రావు, వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్ మరియు బీజేపీ రాష్ట్ర అధికార





ప్రతినిధి కీర్తి రెడ్డితో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కి వరంగల్ పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థిగా అరూరి రమేష్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలోకి చేరిన నాయకులు

వర్ధన్నపేట.ఏప్రిల్25(మేజర్ న్యూస్ సూర్య);వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి నాంపల్లి మల్లేశం బీజేపీ పార్టీలో చేరారు వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ మరియు మాజీ ఎమ్మెల్యే రాజేశ్వర రావు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వీరితో పాటు బుర్ర వెంకటరమణ, వడ్డే దేవేందర్, చికొండ రాజు, కడారి మధు,చెవ్వల రాజు పార్టీలో చేరడం జరిగింది. ఈ






కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, రాష్ట్ర మహిళా మోర్చ అధికార ప్రతినిధి మంజుల రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి రాజేశ్వర రావు,మాజీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీరాం భూపాల్,నాయకులు మైస రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరి రమేష్ నామినేషన్‌కు తరలి వెళ్లిన తొర్రూర్ బిజెపి దళం



తొర్రూర్ ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి. రమేష్, నామినేషన్ దాఖలు కార్యక్రమానికి తోరూర్ మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.. బిజెపి నాయకులను నామినేషన్ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల.. శ్రీమాన్, ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పూసాల. శ్రీమాన్, మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి. రమేష్ గెలుపు ఖాయమని గురువారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జన సందోహం నిదర్శనమని తెలిపారు.. దేశం మొత్తం బిజెపి కొనసాగుతుందని ,ఈసారి కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 400 సీట్లు రావడం ఖాయమని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని ఆయన భీమా వ్యక్తం చేశారు .వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి. రమేష్ రెండు లక్షల మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల ఇంచార్జ్ మహబూబాబాద్, బిజెపి ,జిల్లా ఉపాధ్యక్షులు, రంగు .రాము ,బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె .కుమార్, జిల్లా మండల నాయకులు పైండ్ల. రాజేష్, గట్ల భరత్, రాయపురం .రాజకుమార్, కాగు. నవీన్, జలగం .రవి, గంధం. రాజు, పప్పు శెట్టి ,సంతోష్ ,శ్రీనాథ్, నడిగడ్డ .సందీప్, నరకూటి. చలపతి రాజ్ ,రాజశేఖర్, జగదీష్, విజయ్ కుమార్, కుమ్మరి కుంట్ల. శివ, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు స్నేహితులు మృతి

### మరణంలోనూ వీడని స్నేహం

### ఒక్కే గ్రామానికి చెందిన ముగ్గురు మృతి

### ఇల్లంద గ్రామంలో అలుముకున్నా విషాదాచాయాలు



వర్ధన్నపేట.ఏప్రిల్ 25(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట పట్టణ శివారు ఆకేరు వాగు వంతెన వద్ద వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు ఇంటర్ విద్యార్థు లు మృతి చెందారు.వీరంతా 17 ఏళ్ల వయసు వారే. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేటకు చెందిన పొన్నం గణేశ్, ఇల్లంద గ్రామానికి చెందిన మల్లేపాక సిద్ధు, వరుణ్ తేజ్, పొన్నాల అనిల్ కుమార్లుగా గుర్తింపు ఒకే ద్విచక్ర వాహనంపై ఇల్లంద నుంచి వర్ధన్నపేట వైపు వెళుతుండగా.. ఎదురుగా వస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ బస్సు హనుమకొండ జిల్లాలో బుధవారం నిర్వహించిన ఎన్నికల సభకు ప్రజలను తరలించి తిరిగి ఖాళీగా వెలుతున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్టు తెలిసింది ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా.. తీవ్రంగా గాయపడిన ఓ విద్యార్థి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీరిలో గణేశ్ బుధవారం వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణుడ య్యాడు అతను తన ముగ్గురు స్నేహి తులతో కలిసి సాయంత్రం విందు చేసుకొని ఒకే ద్విచక్ర వాహనంపై తిరిగి ఇళ్లకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద తీవ్రతకు నలుగురు విద్యా ర్థులు సుమారు 50 మీటర్ల దూరంలో చెల్లాచెదురుగా ఎగిరి పడ్డారు వీరంతా వారి తల్లిదండ్రు లకు ఒక్కరే కుమారులు. ఇల్లంద గ్రామానికి చెందిన ముగ్గురు ఒకే రోజు చనిపో వడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలం వద్ద మలుపు ఉండటం.. రెండు వాహనా లు వేగంగా రావడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

# ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత






### క్షేత్రస్థాయిలో ఓటు హక్కు నమోదు, వినియోగంపై విస్తృత ప్రచారం

మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 25,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణం లోని రామచంద్రపురం, 14,13, వార్డు లలో స్వీఫ్ ఆక్టివిటీస్, ద్వారా ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత ఇంటింటి ప్రచారం నిర్వహించారు,జిల్లా ఎన్నికల అధికారి రిటర్నింగ్ అధికారి, అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు పట్టణం, జిల్లాలోనీ పంచాయతీల్లో, వార్డుల్లో ప్రతి ఇంటికి ఇంటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తు అవగాహన, ప్రతిజ్ఞ చేపించడం జరుగుతుంది అని, స్వీఫ్ నోడల్ అధికారి జినుగు మరియన్న గురువారం నాడు తెలిపారు మహబూబాబాద్ పట్టణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కళావతి భాయ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఓటర్లతో ప్రతిజ్ఞ చేపించారు, స్వయం సహాయక బృందాలు, మెప్మా, ఆశా వర్కర్లు, ఎన్ఎంలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కాలేజీలు, రైల్వే స్టేషన్స్, ప్రధాన కూడళ్లలో తెలంగాణ సాంస్కృతిక సారధులు, పాటల ద్వారా, ప్రచార రథాలు, కరపత్రాలు, ఆడియోల ద్వారా , ర్యాలీలు, సభలు, సమావేశాలు, రంగోలీ, ల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో 100% ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు స్విప్ నోడల్ అధికారి తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథులు మెర్గు రవీందర్ గౌడ్, బండ వెంకన్న, బిఎల్ఓ లు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయలేని

# బిజెపి బిఆర్ఎస్‌లకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శినల్లు సుధాకర్ రెడ్డి

కురవి ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్రంలో రాష్ట్రంలో 10 సంవత్సరాలు పాలన గావించి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయలేని అసమర్థ బిజెపి బి ఆర్ ఎస్ పార్టీ లకు పార్లమెంటు ఎన్నికలలో గుణపాఠం చెప్పాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం కురవి మండల కేంద్రము సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి కౌన్సిల్ సమావేశం రామగొని రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బయ్యారం లో ఉక్కు పరిశ్రమ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ,గిరిజన యూనివర్సిటీలను ఏర్పాటు చేయలేని అసమర్థ పార్టీలైన బిజెపి బీఆర్ఎస్ తోడు దొంగలకు సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలనికోరారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లధనాన్ని వెలికి తీస్తా, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని ప్రగల్భాలు పలికిన బిజెపి, గత పది సంవత్సరాలుగా మునుపెన్నడూ లేని విధంగా నిరుద్యోగిత 2.1నుండి 8.1 శాతానికి పెరిగిందని, ఆకలి, పేదరికం,ఆసమానతలు విపరీతంగా పెరగడానికి కారణమై ,కార్పొరేట్లకు నరేంద్ర మోడీ నేతృత్వ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశ సంపద కారు చౌకగా దోచిపెడుతూ, ఈ పది సంవత్సరాల లో అధానీ సంపద 30 రెట్లు పెరిగిందని, ఒక శాతం కుబేరుల దగ్గర 40 శాతం సంపద పోగు పడి దేశంలో అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయి, ఒక్క పైసా నల్లధనం వెలికి తీయలేకపోయారని,నిత్యవసర వస్తువుల ధరలు అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న చోద్యం చూస్తున్న కేంద్ర బిజెపి పాలకులకు, లోపాయికారి స్నేహితుడైన టిఆర్ఎస్ కు సార్వత్రిక ఎన్నికలలోసరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న, మారగాని బాలకృష్ణ, దంతాలపల్లి మండల కన్వీనర్ పోలెపాక వెంకన్న, తురక రమేష్, బుర్ర సమ్మయ్యా, బొల్లం ఉప్పలయ్యా, కలగూర నాగరాజు నర్సింగం గురవయ్యబూర్గుల కృష్ణ, అప్పల వెంకన్న, నిలుగొండ నాగేశ్వరరావు,బొల్లం అనిల్,తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### పీఎం కిసాన్ ఈకేవైసిలో సమస్యలు లేకుండా చూడాలి



ములుగు, ప్రజా ప్రతినిధి ఏప్రిల్ 25 (మేజర్ న్యూస్): వ్యవసాయ క్షేత్రం లోని రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్రతో కలిసి వ్యవసాయ రంగం పై వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులకు స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అందుబాటులో ఉండాలని, వ్యవసాయంలో రైతులకు వచ్చే సమస్యలను పరిష్కరించాలని, సమస్య తీవ్రతను బట్టి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. వివిధ అంశాలలో రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని సూచిం చారు. క్లస్టర్ ల వారిగా ఉండే వ్యవసాయ అధికారులు స్థానిక ఫర్టీలైజర్ దుకాణాలలో ఉండే స్టాక్ పై దృష్టి పెట్టాలని,



షాప్ యజమానులు మందులు కొనుగోలు చేసిన తరువాత రైతులకు తప్పని సరిగా రశీదు ఇవ్వాలని తెలిపారు. పీఎం కిసాన్, ఈకెవైసి లో సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. రైతుల భూముల స్వర్వే నంబర్ ఆధారంగా పంటల వారిగా క్రాప్ బుకింగ్ చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారులను ఈపాస్ ఏఈఓ లాగిన్ ఏ విధంగా పని చేస్తుందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామంలోని దుబాసి చంద్రమౌళి ఫర్టిలైజర్ షాప్ ను సందర్శించారు. షాప్ లోని స్టాక్ వివరాలు, రశీదులు పర్శిలించారు. ఈపాస్ యంత్రాల పనితీరు, తదితర వివరాలను షాప్ యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడి కే.శ్రీపాల్, ఏటూరు నాగారం ఏడి యన్.శ్రీధర్ , స్థానిక వ్యవసాయ అధికారి సంతోష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పిఏసిఎస్ చైర్మన్‌గా రమణ రెడ్డి



నర్సంపేట ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ (సూర్య ): నర్సంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ గా బొబ్బల రమణారెడ్డి ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. గత చైర్మన్ పై మార్చి 12న అవిశ్వాసం కాంగ్రెస్ పార్టీ పెట్టింది.అనంతరం గత చైర్మన్ మోరాల మోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో తదుపరి చైర్మన్ ఎన్నికను హైకోర్టు వాయిదా వేయడంతో ఈనెల 21న మోహన్ రెడ్డి పిటిషన్ ను రద్దుపరిచి వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్ ను తాత్కాలిక చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఐదు రోజుల తర్వాత నేడు చైర్మన్ ఎన్నికను నిర్వహించగా 13 మంది సభ్యుల గాను 9 మంది సభ్యులు పాల్గొని బొబ్బల రమణారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి ఎన్నికల నిర్వహణ అధికారిగా పాల్గొని అధికారికంగా రమణారెడ్డి ఎన్నికను ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు 9 మంది డైరెక్టర్లు మేరుగు శ్రీనివాస్, గుజ్జుల మాధవరెడ్డి, బైరి జనార్దన్ రెడ్డి, దామెర రవి, బానోతు లక్ష్మణ్, తిరుపతి లు హాజరయ్యారు.అనంతరం రమణారెడ్డి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బానోతు లక్ష్మణ్ నాయక్, కత్తి కిరణ్, నిరంజన్ రెడ్డి,దండెం రతన్ కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోరికబలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి

గూడూరు ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు. డిసిసి అధ్యక్షులు చెన్నారెడ్డి పరచందర్ రెడ్డి మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆదేశాల మేరకు గురువారం రోజున బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మదనాపురం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ పార్టీ అధ్యక్షులు లింగాల యాదవ రెడ్డి అధ్యక్షతన మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుపై ఓటు వేయాలని చెపుతు ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నూనావతు రాధా సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కొడి దల సంజయ్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి మండల సమన్వయ కమిటీ సభ్యులు కన్నబోయిన వెంకన్న మాజీ ఎంపీటీసీ గుండెంగా శంకర్ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి కిషన్



నాయక్ సొసైటీ మాజీ డైరెక్టర్ పెద్ద కాసుల కుమారస్వామి మండల నాయకులు పెసర శివ మోహన్ మందుల ప్రవీణ్ ఈర్ష్య పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లోని గురువారం ఉదయం మార్నింగ్ వాకర్స్ తో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలత్ కవిత కలిసి వాకింగ్ చేసి అనంతరం కూరగాయల మార్కెట్ ను సందర్శించి కూరగాయల వ్యాపారస్థులను, రైతులను వినియోగదారులను కలిసి వారి ఆశీస్సులు ఇవ్వాలని మీ ఇంటి ఆడబిడ్డ గా ఆశీర్వదించాలని భారీ మెజారిటీతో మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్





చైర్మన్ మర్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, సుధ అర్జున రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, గోగుల రాజు, ఫారీద్, రవిష్ , బూర్ల ప్రభాకర్, బోడ లక్ష్మణ్ నాయక్, యువ నాయకులు మర్నేని కిరణ్, బాణోత్ రాము, మనాది రాజేష్, వైశ్య సోదరులు, పట్టణ ప్రముఖులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష పదివేల రూపాయల సీజ్



డోర్నకల్ ఏప్రిల్ 25: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలం ముల్కలపల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీకి ల్లో సీరోల్ మండలం సీతలా తండాకు చెందిన తేజవత్.బుచ్చ వద్ద సరైన పత్రాలను లేనందున లక్ష పదివేల రూపాయల నగదును సీజ్ చేసినట్లు సమాచారం.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా యాబై వేల రూపాయలకు మించి డబ్బులు తీసుకెళ్ళి కూడదని వారు తెలిపారు.ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ వెంకటయ్య, అనిల్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కూలర్ ప్లగ్ పెడుతుండగా విద్యుత్ షాక్ బాలుడు మృతి



గణపురం ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన భాష బోయిన రాజు యాదవ్ (16) బుధవారం రాత్రి తమ ఇంటి ఆవరణలో ఉన్న కూలర్ ప్లగ్ పెడుతున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ మచ్చా సాంబమూర్తి కథనం ప్రకారం నగరంపల్లి గ్రామానికి చెందిన భాష బోయిన బాలరాజు యాదవ్ కుమారుడైన రాజు యాదవ్ కూలర్ ప్లగ్ వైర్లు ఊడిపోయిన విషయం గమనించకుండా కరెంటు బోర్డుకి ప్లగ్గ పెడుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు రాజును ఆస్పత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. తండ్రి బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


## తొర్రూర్ మండలంలో పలు వివాహ శుభకార్యాలకు హాజరైన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ ఇప్పుడు 25. మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మండలం జాజు తండా, టీ క్యా తండా, ఈదులకుంటా తండా, లలో, కాంగ్రెస్ కుటుంబ సభ్యుల వివాహ మహోత్సవ వేడుకలకు హాజరై హట్టు వస్త్రాలు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ హనుమాండ్ల. ఝాన్సీ రాజేందర్ రెడ్డి. కార్యక్రమంలో తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంచు. సంతోష్ ,సీనియర్ నాయకులు ,పెదగాని. సోమయ్య ,తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమా. రాజశేఖర్ రాజేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో ఎర్లీ చైల్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఎర్లీ చైల్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి మాట్లాడారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు ఆటపాటలతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో విద్యాబోధన జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు వేసవిలో తమ పిల్లల విద్య పట్ల దృష్టి కేంద్రీకరించాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రజిత, సరోజన, ఆయాలు నీలమ్మ, కట్టమ్మ, శారద, కమలమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇప్ప పువ్వు పూసింది.. గూడెం మురిసింది

## తెల్లవారుజామునే అడవిలో సందడి

వెంకటాపురంవెంకటాపురం నూగూరు ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ సూర్య పొద్దుగాల లేవంగనే చిన్నాపెద్ద కలిసి అడవిలోకి పోతరు. అప్పటికే చెట్ల నుంచి కింద పడ్డ ఇప్ప పూలు ఏరుతరు. ఇలా తెచ్చిన పువ్వుని వారం రోజులు కష్టపడి శుభ్రం చేస్తారు ఇంత వరకు పడ్డ కష్టం ఒకటైతే.తడి తగలకుండా పూలను దాచడం పెద్ద పని. ఈ పనే ఆదివాసీ తెగలకు అన్నం పెడుతుంది. ములుగు జిల్లా వెంకటాపురం అటవీ ప్రాంతంలో ఉండే గిరిజనులకు వేసవి మొత్తం ఇట్లనే ఉపాధి దొరుకుతది.వేసవి కాలంలో ఎక్కువగా దొరికే ఇప్ప పూల కోసం ఏజెన్సీ ప్రాంతంలోని అడవి బిడ్డలు ఉదయాన్నే అడవులకు వెళ్తారు. చిన్నా, పెద్ద అంతా కలిసి ఇప్పపూలు సేకరిస్తారు. తెల్లవారేసరికి అడవిలోని ఇప్ప చెట్ల కింద కనిపించే పూలను ఏరుతుంటారు. ఈ సీజన్లో ఇప్పటికే ఇప్ప పువ్వు బాగా పూసింది. సేకరించిన పువ్వును ఆరబెట్టి.గంపలు, బస్తాలు, కుండల్లో నిల్వ చేస్తారు.మార్చి, ఏప్రిల్





ఈ రెండు నెలల్లో ఇప్పపూలు ఎక్కువగా దొరుకుతాయి. వీటి కోసం గిరిజనులతో పాటు గిరిజనేతరులు కూడా పోటీ పడతారు.ముఖ్యంగా అటవీ ప్రాంతాలకు సమీపంలోఉండే కుటుంబాలకు వీటి సేకరణే ప్రధాన ఆదాయం. వీటితో పాటు కానుగ, విషముష్టి, మారేడు, జీడి గింజలు, తేనె సేకరిస్తారు.

ఇలా సేకరించిన వాటిని నేరుగా గిరిజన సహకార సంస్థకు విక్రయిస్తుంటారు.అమ్మగా వచ్చిన డబ్బులతో ఈ సీజన్ గడిచిపోతుంది. 'పూట గడవడానికి అడవితల్లి అండగా ఉంది. తగ్గిపోతున్న అడవులతో మాకు నష్టం జరుగుతుంది. మేము తీసుకొచ్చే గింజలు, పూలను ప్రభుత్వం మంచి రేటుకు కొంటలేదు. మధ్యలో ఉండేటోళ్లకు వాటిని అమ్మితే నష్టం తప్ప లాభం ఉండట్లేద'ని అంటున్నారు. గిరిజనులు. ఇక సీజన్ బట్టి ఉసిరికాయలు, బోడ కాకర, మొగిలి, తునికి, పాల, మొర్రి పండ్లు, పుట్టగొడుగులు, తునికాకు.లాంటివి గిరిజనులు సేకరిస్తారు. వీటిల్లో కొన్నింటిని గ్రామాల్లో వారం, వారం సంతల్లో అమ్ముతారు. మిగతా రోజుల్లో ఇంటింటికీ తిరిగి విక్రయిస్తారు.

### కొత్తల పండుగకు ఇప్ప పువ్వు

సేకరించిన ఇప్పపూలకు తడి తగలకుండా ఏ రోజుకారోజు జాగ్రత్తగా నిల్వ చేస్తారు. పువ్వు ఎండిన తర్వాత పూలపై ఉండే రెక్కలు రాలిపోయేలా రోకలితో జాగ్రత్తగా దంచుతారు. తర్వాత వాటిని గంపలు, కుండల్లో గాలి చేరకుండా మూత పెడతారు. ఆదివాసీలు ఎక్కువగా ఇప్ప పువ్వు సారా తయారు చేస్తారు. ఇది శరీరానికి బలం ఇవ్వడంతో పాటు వాత రోగాలను నయం చేస్తుందని వాళ్ల నమ్మకం. ఆదివాసీలకు పెద్ద పండుగ అంటే 'కొత్తల పండుగ'. వేసవిలో సేకరించిన ఇప్ప పూలను దాచి పెట్టి.. కొత్తల పండుగ సమయంలో వన దేవతలకు నైవేద్యంగా సమర్పిస్తారు.


### గిట్టుబాటు ధర లేక

జీసీసీ(గిరిజన సహకార సంస్థ) గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో అటవీ ఉత్పత్తులు దళారుల పాలవుతున్నాయి. తెల్లవారక ముందే అడవిలోకి వెళ్లి ఇప్ప పూలు, గింజలు ఏరుకునే సమయంలో అడవి జంతువులు దాడులు చేస్తున్నాయి. ఇలా మాలో కొంతమంది చనిపోయారు. ఇంకొంత మంది గాయపడ్డారు. మాలాంటి వాళ్లకు ప్రభుత్వమే దారి చూపించాలని గిరిజనులు కోరుతున్నారు.





## చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన జనగాం డిసిపి సీతారాం



రాయపర్తి ఏప్రిల్ 25 (మేజర్ న్యూస్ సూర్య): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన వాహనాల తనిఖీ చెక్పోస్టును జనగాం డిసిపి సీతారాం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు సందర్భంగా వాహనదారుల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని పలు సూచనలు చేశారు అనంతరం రికార్డులను పరిశీలించారు చెక్ పోస్ట్ వద్ద భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు ఆయన వెంట రాయపర్తి ఎస్సు వడ్డే సందీప్ ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

### సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన

## స్ట్రాంగ్ రూమలను సందర్శించిన అధికారులు

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా లో జరుగబోయే ఎన్నికలు ప్రశాంతంగా ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి జిల్లా లో ఏర్పాటు చేసిన బృందాలన్ని పనిచేయాలని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ ఐఏఎస్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్ మరియు ఓట్ల లెక్కింపుకు ఏర్పాటు చేయనున్న గదులను సందర్శించిన ప్రత్యేక జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ ఐఏఎస్ జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ ఐఏఎస్ మాట్లాడుతూ వారి వాహనం సైతం చెక్ పోస్ట్ వద్దు(ఎఫ్ఎస్ టి)ఆపి తనిఖీ చేసినట్టు స్వయంగా ఆయనే తెలియచేసారు. ఈ సందర్భంగా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూం లలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. అంతే కాకుండా జిల్లా లో అన్ని చెక్ పోస్ట్ వద్ద క్షేత్ర స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహిస్తునట్లు ఎస్పీ



తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీస్ పండరీ చేతన్, డిఎస్పీ తిరుపతి రావు, అధికారులు పాల్గొన్నారు.

# విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ : తెలంగాణ ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరం ఫలితాలలో విద్వాన్ జూనియర్ కళాశాల అద్భుతమైనటువంటి ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ ర్యాంకులను సాధించింది. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్వాన్ కళాశాల యాజమాన్యం బందు వెంకట్, యాట మైపాల్‌రెడ్డి, ముప్పిడి జగదీష్ లు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో నిరంతరం శ్రమించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, విద్యార్థులు ర్యాంకులు సాధించేందుకు దోహదపడిన అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు పరోక్షంగా ఈ విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన కంచు దివ్య ను రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క అభినందించారు.ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో డి.సిరి గీతాంజలి, కే వర్ష, ఈ.భవాని లు 470 మార్కులకు గాను 466 సాధించారు , బైపిసి గ్రూపులో కే. దివ్య, ఏం.అనిష్క లు 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించారు , సీఈ సి లో కే, మేఘ శ్రీ 500 మార్కులకు 482 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో ఉత్తీర్ణైన వారు బి.అక్షిత వై మార్కులకు 990 మార్కులు సాధించాగా , బైపీసీలో జి. సునీల్, జి. అనూష లు 1000 మార్కులకు గాను 986 మార్కులు,అక్షర 1000 మార్కులకుగాను 975 మార్కులు సాధించి ఫలితాలలో విద్వాన్ జూనియర్



కళాశాలకు తిరుగులేదు అని మరోసారి రుజువు చేశారని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో బోజేర్వు విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఇంటర్ ఫలితాల్లో మండలంలోని భోజేర్వు గ్రామానికి చెందిన వంగ సాంబరాజు-రజిత దంపతుల కూతురు ఐశ్వర్య అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కస్తూర్బా జూనియర్ కళాశాలలో



బైపిసి మొదటి సంవత్సరం చదువుతుంది. బైపిసి మొదటి సంవత్సరం ఫలితాల్లో 440 మార్కులకు 415 మార్కులను సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది. దీంతో ఐశ్వర్యను తల్లిదండ్రులు సాంబరాజు, రజిత, గ్రామస్తులు పలువురు అభినందించారు.

## మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ ఐఏఎస్, పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ ఐపీస్ ను గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేసి స్వాగతం పలికారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది



చెన్నారావుపేట ఏప్రిల్ 25 (సూర్య మేజర్ న్యూస్): నూతన వధూవరులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన గుగులోతు బద్రు-ఆగమ్మల కుమారుడు రాజు వివాహం అశ్వినితో జరిగింది. గురువారం జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ రజిత వీరన్న నాయక్, కోనాపురం ఎంపీటీసీ గుండాల మహేందర్, మాజీ సర్పంచ్ బాదావత్ సమ్మలు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గుగులోతు రవి, బాణాపురం రాజేందర్, గుగులోతు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు ప్రజాస్వామ్య కాపలదారుడే



**సమర్థులకు చోటు, అరాచకం పై వేటు-విచక్షణతో వినియోగించిన ఓటు పై ఆధారపడి ఉంటాయి**

**జాతీయ వార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్**

ఇనుగుర్తి ఏప్రిల్ 24 మేజర్ న్యూస్( సూర్య ): ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్న ముప్పారంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరూ కాపలదారుడే నని అరాచకం పై వేటు వేయాలంటే సమర్థులకు చోటు తగ్గాలంటే ఓటుతోనే సాధ్యమని, ప్రజల తలరాతను మార్చే విలువైన ఆయుధం ఓటు మాత్రమేనని, డబ్బు ఇతర ప్రలోభాలకు అమ్ముకోకుండా సమర్థున్ని సామాజిక స్పృహ గల వ్యక్తిని ఎన్నుకోవాలని చైల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, జాతీయ అవార్డు గ్రహీత-డాక్టర్ పరికిపండ్ల అశోక్ సూచించారు. ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి చుక్కల ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఓటరు చైతన్య సదస్సులో డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాగుపడాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందాలన్నా, విలువలతో కూడిన సమర్థ ప్రభుత్వ ఏర్పాటు కావాలని, అందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అత్యధిక శాతం ఓటర్లు ఓటును వినియోగించుకుంటే- అత్యధిక ప్రజల శాతం కోరుకున్న నాయకుడు ఎన్నికవుతాడని, లేనిచో అసమర్థులు ఎన్నికయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. రాజకీయాల పట్ల విద్యావంతులు, యువత నిర్లిప్తత్వ వ్యవహరిస్తున్న కారణంగా స్వాతంత్ర సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు దాటినా కూడా ఇప్పటికీ ఇండియా అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయిందని, పేదరికం, అవిద్య, నిరుద్యోగం, అనారోగ్యం సమాజాన్ని పెనుభూతంలా పట్టిపీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి నాయకత్వం లేకుండా మంచి ప్రభుత్వం సమాజం సాకారం కావని, మంచి నాయకులు సమాజానికి సేవ చేస్తే, దుష్ట నేతలు సంఘాన్ని దోచుకుంటారని, సమాజమే తమకు సేవ చేసే విధంగా మలుచుకుంటారని, మంచి నాయకున్ని ఎన్నుకోవడానికి, తద్వారా మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి- ప్రజలకు దక్కిన ఆయుధం ఓటేనని, ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటాలంటే ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఓటు హక్కు ప్రాధాన్యతపై రచించిన పోస్టర్లు, కరపత్రాలను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వినుకొండ శ్రీనివాస చారి, మాజీ సర్పంచ్ నరహరి, గ్రామ సభ్యులు రణధీర్ రెడ్డి, రాకేష్, ఎల్లమ్మ, లక్ష్మయ్య, ఆశా వర్కర్లు గీత, ఆదిలక్ష్మి, అంగన్వాడి టీచర్లు సరూప,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చైర్మెన్ మధు యాష్కీ గౌడ్ ను పరామర్శించిన ప్రొఫెసర్ గాదె దయాకర్



గీసుగొండ ఏప్రిల్ 25(మేజర్ న్యూస్ సూర్య ) తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీఛైర్మెన్ మాజీ యం.పి. మధు యాష్కీ గౌడ్ తల్లి స్వర్గీయ అనసూయ ఇటీవల అకాల మరణం చెందారు.ఈ సందర్భంగా హైదర బాద్ లోని వారి నివాసం యందు అనసూయ దశ దిన కర్మ కార్యక్ర మానికి ప్రో.. గాదె దయాకర్ హాజరై మధు యాష్కీ కుటుంబ సభ్యుల ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళ్లు అర్పించారు.

## జీవన తరంగాలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి



హన్మకొండ టౌన్, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ విద్యుత్ భవన్ నక్కలగుట్ట లో గురువారం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి రిటైర్డ్ డివిజినల్ ఇంజనీర్ యెర్రం మోహనమురళి రచించిన జీవన తరంగాలు పుస్తకన్ని ఆవిష్కరించారు . ఈ సందర్బంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితంలో ఎదురైనా సమకాలీన పరిస్థితులపై విపులంగా రాసిన పుస్తకం అని అన్నారు. మోహన మురళి తనను తానుగా చాల ప్రస్పుటంగా పుస్తకంలో కనబరిచాని అన్నారు. ఈ కార్యక్రమంలో సీజియం టి.మధుసూదన్ , జియం మల్లికార్జున్ , డి ఈ లు శ్రీకాంత్ , అమర్ నాధ్ , ఏఈ శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా




హనుమకొండ టౌన్, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ : హన్మకొండ కిషనప్పురలోని సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం 20 మల్టీ నేషనల్ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లుగా కళాశాల డైరక్టర్లు చిట్టేటి రాజేందర్ రెడ్డి, పులి శ్రీనివాస్ గౌడ్, వీరమల్ల మాధవ రెడ్డి, సిరంగి శ్రీనివాస్ లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు జెన్పాక్ట్, ఐసిఐసిఐ, ముత్తూట్ గ్రూప్, టెలి పర్ఫామెన్స్, తేడ్జ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, కాలిబర్ సర్వీసెస్, బ్యాంక్ జోన్, కార్ఫోన్ బిపిఓ, అజాస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, సొరియా బిజినెస్ సొల్యూషన్స్, నైపుణ్య టాక్స్ అండ్ అకౌంట్ సొల్యూషన్స్,జస్ట్ డయల్, పేటీఎం కంపెనీల హెచ్ఆర్ లు 500లకు పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 315 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య ఏసీఓ నరేష్, ఏఓ యుగేందర్ లు తెలిపారు. జాయిన్ హేస్ ఏ స్టూడెంట్ – లీవ్ ఆస్ ఆన్ ఎంప్లాయ్ మోటో కళాస్తాల స్థాపించినప్పటి నుండి విద్యార్థులకు అకాడమిక్ తో పాటు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా టాస్క్ తో అనుబంధం ఏర్పరచుకొని విద్యార్థినులకు కమ్యూనికేషన్ స్కిల్స్, ఎంప్లాయిమెంట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటి డెవలప్మెంట్ తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థినులు ఉద్యోగాలు సాధించడం జరిగిందని తెలిపారు . ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు



హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు స్వామి, విజయ్, వెంకట్, శ్రీకాంత్, సరళ, అనూష, కుమారస్వామి, శ్రీనివాస్, సుమతి, రాధిక, సావిణ్య, స్పందన, అనూష తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

## మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

## మే డే ను జయప్రదం చేయండి

## బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట :ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులతో మిలాఖత్ అయి వారికి అనుకూలంగా చట్టాలను రూపొందించిందని,కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని,ఆ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం కలిసి పోరాటం చేయాలని బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. మే 1 న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యువరాజ్ మాట్లాడుతూ రోజుకు 8 గంటల పని విధానం అమలు చేయాలని, కనీస వేతన చట్టం ఉండాలని, కార్మిక హక్కుల కోసం పోరాటం చేయడానికి సమ్మె చేసుకునే హక్కు ఉండాలని,పోరాటాలు చేసి చట్టాలను సాధించుకుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాటికి తిలోదకాలు ఇస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా చట్టాలను మార్పు చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు తెలంగాణలో కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే



అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు వస్తాయని చెప్పిన ప్రభుత్వం రెండు మూడు నెలలకు ఒకసారి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లకు వేతనాలు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు గాండ్ల రాములు, బిక్షపతి, అనిల్, చంద్రమౌళి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి



## కలెక్టర్ భావేసు మిశ్రా

భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ సూర్య: మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా అన్నారు. మంచి నీటి సమస్యల నివారణ చర్యల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా భూపాలపల్లి మండల పరిధిలోని వెలిశాలపల్లి గ్రామంలో రెండు పడక గదుల ఇండ్లను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన మంచినీటి సంపు ను పరిశీలించి సంపు యొక్క నిలువ నీటి సామర్ధ్యాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ కాలనీలోని నాలుగవ అంతస్తు బిల్డింగ్ ఎక్కి నీటి సరఫరాకు ఏర్పాటు చేసిన ట్యాంక్ లను పరిశీలించారు. కాలనీ ప్రజలతో మంచినీటి సరఫరాపై కలెక్టర్ ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పడక గదుల ఇళ్ల లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇళ్లను అమ్మినట్లైతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సగటున ఒక కుటుంబం అద్దె ఇంట్లో ఉంటే కనీసం 2 వేల నుండి 3 వేలు అద్దె చెల్లించాల్సి వస్తుందని అది సంవత్సరానికి దాదాపు 30 వేలు అవుతుందని, అద్దె కట్టలేని నిరు పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించామని కలెక్టర్ అన్నారు. కేటాయించిన ఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని సంతోషంగా ఉండాలి అన్నారు . ప్రభుత్వం కేటాయించిన ఇళ్లను అమ్ముకోవడం సరైంది కాదని కలెక్టర్ అన్నారు. ఇందుకనుగుణంగా కాలనీ లో ఏర్పాటు చేసుకున్న సొసైటీ కమిటీ ఎవరైనా లబ్ది దారులు ఇళ్ళు అమ్మిన లేదా వేరే వారికి కిరాయి ఇచ్చినట్లైతే మునిసిపల్ అధికారులకు తెలియ చేయాలని అన్నారు. అలాగే కాలనీలో ఏదేని సమస్యలు వస్తే కుటుంబానికి మీ పరిధిలో నిర్వహణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్లంబర్, వాటర్ మెన్ ఇతరత్రా అవసరాల రీత్యా నగదు అవసరం అవుతుందని లబ్ధిదారులు ప్రతి నెలా కాలనీ నిర్వహణకు కొంత నగదు జమ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజితో పాటు కాలనీ చుట్టూ ప్రహారి గోడ నిర్మించాలని, కాలనీకి సరిపడు విద్యుత్ సరఫరాకు ట్రాన్సుఫార్మర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకనుగుణంగా క్రమేపి విడతల వారిగా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి ఈ వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్,ఏఈ రోజా తదితరులు పాల్గొన్నారు.



### గ్రామీణ వైద్యశాలల నిర్మాణలు

# త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్

జనగామ ఏప్రిల్ 25. మేజర్ న్యూస్: గ్రామీణ వైద్యశాలల( సబ్ సెంటర్ల ) నిర్మాణ పనులు వేగ వంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 77 గ్రామీణ వైద్యశాలల సబ్ సెంటర్ల నిర్మాణ పనులను సంబంధిత వైద్య శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ అధికారి తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నిర్మిస్తున్న గ్రామీణ వైద్యశాలల సబ్ సెంటర్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.77 సబ్ సెంటర్ల నిర్మాణాలలో పూర్తయిన 8 సబ్ సెంటర్ లను ఇంజనీరింగ్ అధికారులు వైద్య శాఖ అధికారులకు అప్పగించాలన్నారు. అదేవిధంగా 15వ ఫైనాన్స్ క్రింద మంజూరైన 6 సబ్ సెంటర్ల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన చేపట్టాలన్నారు.మరో 9 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి చంద్రశేఖర్, జిల్లా వైద్య శాఖ అధికారి హరీష్ రాజ్, ఉపవైద్య శాఖ అధికారులు డాక్టర్ సుధీర్, డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వాన్ని దించాలి

### బీజేపీ అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దు

### ఎంపిగా పోరిక బలరాం నాయక్ ని

### అధిక మేజార్టీతో గెలిపించాలి

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ (సూర్య ): మోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుండి తరిమికొట్టాలని, బీజేపీ అబద్ధపు ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని, ప్రభుత్వ సంస్థలను అమ్మే బీజేపీ కావాలా...దేశ అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ కావాలా...ప్రజలే ఆలోచన చేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గండి గిరి తో పాటు 30 కుటుంబాలు గురువారం న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేదలకు ఏడాదికి 100 రోజులు పని కల్పించామని,ఉపాధి హామీ చట్టం తీసుకచ్చిందని, కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కేవలం ఏడాదికి 42 రోజులే పని కల్పిస్తుందని, మళ్ళీ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 100 రోజులు పని కల్పించడంతో పాటు గతంలో మాదిరిగానే పని ముట్లు అందిస్తామని అన్నారు.ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తామని అన్నారు. మహిళలు, యువకులు, శ్రామికులు, రైతులతో పాటు ప్రతీ ఒక్కరికి సమన్యాయం అందించాలన్నదే రాహుల్ గాంధీ లక్ష్యమని,యువకుల బలిదానాలు చూసి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని,కానీ ఇచ్చిన తెలంగాణను కెసిఆర్ దుర్మార్గపు పాలనతో సర్వనాశనం చేశారని,కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారని,రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, ఆక్రమాలు తప్ప ఏమి చేయలేదన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో 5 న్యాయా లతో ప్రజలకు న్యాయం జరుగుతుందని, అసెంబ్లీ ఎన్నికలలో 6 గ్యారంటీలు ఇచ్చామని, ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేశామని,రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి కృషి చేస్తామని, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్బంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరారు.ఈకార్యక్రమంలోటీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, 16వ వార్డు అధ్యక్షులు బాణాల శ్రీనివాస్-ప్రసన్న, తుమ్మలపెల్లి సందీప్, కొంకిస మదన్ కుమార్ గౌడ్, పంబి వంశీకృష్ణ, మాజీ వార్డు మెంబర్ పేరం బాబురావు, దండెం రతన్ కుమార్, కోయ్యడి సంపత్, మైదం రాకేష్, మేడం కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ భూములను కాపాడడంలో నిర్లక్ష్యం



**పేదవారికి ఒక న్యాయం**

**ధనవంతులకు ఒక న్యాయం**

**నర్సంపేట మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారుల తీరు ఇదీ**

**సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్**

నర్సంపేట ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ (సూర్య ): ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పేదవారికి ఒక న్యాయం గా ధనవంతులకు ఒక న్యాయంగా మున్సిపాలిటీ రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ విమర్శించారు.పట్టణంలోని 702 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా కట్టడాలు జరుగుతున్న ప్రాంతాన్ని గురువారం సిపిఎం నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పట్టణంలో ని సర్వే నెంబర్ 111 లో నిరుపేద కుటుంబం స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకుంటుంటే ప్రభుత్వ భూమి అని, అనుమతులు లేవని ఆ ఇంటిని రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు హుటాహుటిన కూల్చివేశారు.ప్రభుత్వ భూమి 702 సర్వే నంబర్ లో ఓ ఉన్నత వ్యక్తి రాత్రికి రాత్రి రేకుల షెడ్డు నిర్మిస్తే,అక్రమ నిర్మాణం చేస్తుంటే ఫిర్యాదు చేసిన ఈ రోజు వరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వెనుక ఉన్న మతలాబు ఏమిటి అని ప్రశ్నించారు. 111 సర్వే నెంబర్ లో ఇల్లు కట్టుకునే వ్యక్తి పేదోడు కాబట్టి అతని నుండి ముడుపులు రావు కాబట్టి కూల్చి వేశారని, 702 ప్రభుత్వ భూమిలో మొరంపోసి చదును చేసి ప్లాట్లు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే ఫిర్యాదు చేసిన ఈరోజు వరకు పట్టించుకోకపోవడం అతను ఆర్థికంగా బలమైనటువంటి వ్యక్తి కాబట్టి అతని నుండి ముడుపులు వస్తాయని ఉద్దేశంతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. పట్టణంలో ఇండ్లు లేనీ అనేకమంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు కావాలని ఎన్ని సార్లు విన్నపాలు చేసిన కనీసం స్పందించని అధికారులు, పేదలు ఇంటి స్థలాలు కావాలని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే దాడులు చేసి కేసులు పెట్టే అధికారులు, ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే వారి మీద చర్యలు తీసుకోకుండా, కేసులు పెట్టకుండా ప్రభుత్వ భూములను కాపాడకుండా, భూకబ్జాదారులకు వంత పాడడం సరికాదని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సొంత భవనాలు నిర్మాణాలు లేక అద్దె భవనాలల్లో విధులు నిర్వహిస్తున్నారని, అనేక మంది నిలువ నీడ లేని పేదలు ఉన్నారని అన్నారు.కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలని 702 సర్వే నంబర్ లో అక్రమ కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, నాయకులు మొలుగూరి రాజు, దాసరి నరేష్, మద్దెల నాగరాజు, వీరన్న, వేములపల్లి సుధాకర్, పులి చేరు చందు, జార్జ్ విక్టర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలు

**ప్రభుత్వ ఉద్యోగుల కుమార్తెలు విజయ కేతనం**



చెన్నారావుపేట ఏప్రిల్ 25 (సూర్య మేజర్ న్యూస్): ఇంటర్ ఫలితాల్లో పాత ముగ్ధుంపురం, చెన్నారావుపేట గ్రామాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిలు అత్యుత్తమ మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు నాంపెల్లి విజేందర్- సుజాత దంపతుల కూతురు బ్రింద నర్సం పేటలోని బిట్స్ కళాశాలలో ఎంపీసీ చదువుతుంది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించింది. అలాగే చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న పందా స్వరూప రాణి-అనిల్ కుమార్ దంపతుల కూతురు హాసిని హయత్ నగర్ శ్రీ చైతన్య కళాశాల హైదరాబాద్ లో ఎంపీసీ చదువుతుంది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించింది. ప్రభుత్వ ఉద్యోగుల కుమార్తెలు అత్యుత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలను తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు, మిత్రులు అభినందించారు.

## కన్నాయిగూడెంలో గుడుంబా పట్టివేత



కన్నాయిగూడెం, ఏప్రిల్ 25(మేజర్ న్యూస్ సూర్య): వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలంలో ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే తుపాకులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టలగంగారం పొలిమేరల్లో వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన జాటోతు వసంత్ (26)సంవత్సరాలు మరియు జయశంకర్ భూపాలపల్లి మండలానికి చెందిన అజ్మీర అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనముపై (టీఎస్ 25అ4112)నిషేధిత గుడుంబాను కన్నాయిగూడెం మండలానికి అక్రమ రవాణా చేయడం జరిగింది. వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయడం జరిగింది. దీంతో భద్రతా సిబ్బంది పట్టుకోవడం జరిగింది.5ప్యాకేట్లు ద్వారా సుమారు 50లీటర్ల గుడుంబాను తరలిస్తున్నట్లు కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. గుడుంబా తరలించడానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ జ్ఞాపకార్థం ఉపేంద్రమ్మ స్మృతి వనంలోని మామిడి కాయలను ఉచితంగా పంచిన అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంజి శ్రీనివాస్ రెడ్డి

**అమ్మ తో వ్యవసాయ పనుల్లో సహకరించిన వారికి అమ్మ జ్ఞాపకార్థం పంచడం సంతోషం గా ఉంది: గంజి శ్రీనివాస్ రెడ్డి**



ఇనుగుర్తి ఏప్రిల్ 25 మేజర్ న్యూస్( సూర్య): గత 4 సంవత్సరం ల క్రితం ఇనుగుర్తి మండల కేంద్రంలోని గంజి ఉపేంద్రమ్మ అనారోగ్యం తో మృతి చెందగా వారి కుమారుడు గంజి శ్రీనివాస్ రెడ్డి తమ వ్యవసాయ భూమిలో తన మాతృమూర్తి ఉపేంద్రమ్మ విగ్రహాన్ని ఏర్పాటు తో పాటు , ఉపేంద్రమ్మ స్మృతి వనం లో మామిడి మొక్కలు నాటారు. ఆ మొక్కలు పెద్దవై మామిడి కాయలను కాస్తున్నందున ఆ మామిడి పండ్లను వ్యాపారం దృష్ట్యా అమ్మకుండా తన అమ్మ తో వ్యవసాయ పనుల్లో తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉన్న దాదాపు 80 కుటుంబాలకు మామిడి కాయలను ఉపేంద్రమ్మ జ్ఞాపకార్థం ఉచితంగా అందజేశారు.ఇంతే కాకుండా వనంలో నాటిన 33 చెట్లనుండి వచ్చే కాయలను భవిష్యత్తు లో ఇనుగుర్తి గ్రామంలోని చాలా కుటుంబాలకు పంపేందుకు ప్రయత్నిస్తానని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి గతం లో గర్భిణీ స్త్రీలకు పోషక పదార్థాల పంపిణీ,పేద విద్యార్థులకు చదువుకోవటానికి మెటీరియల్ లు,డిక్షినరీ లు అందజేయడం తో పాటు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవుల పద్మ,దుంపల యాకమ్మ, సోము వెంకటమ్మ,నరెడ్ల ఆండాలు,మహేంద్ర లు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే ఇసుక సేకరణ



జనగామ ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ : ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే ఇసుక సేకరణకు అనుమతులు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దేవాదుల ఎత్తిపోతల పథకం లో భాగంగా పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి చెక్ డ్యామ్ నుండి ఇసుకను సేకరించేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఇసుక కమిటీ సమావేశంలో నీటిపారుదల, మైన్స్ , భూగర్భ జల శాఖ, పంచాయతీ , గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు పాల్గొని ఇసుక సేకరణ పై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ గొల్లపల్లి చెక్ డ్యాం నుండి ఇసుక సేకరించనున్న విధానాన్ని మ్యాపు ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తి రిజర్వాయర్ పనులకు మాత్రమే ఇసుక సేకరణ జరగాలని, అందుకుగాను స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇసుక తరలించే టిప్పర్ల వాహనాల ముందు భాగంలో బ్యానర్లు కట్టించాలని, జి.పి.ఎస్. ఏర్పాటు చేసి లైసెన్స్ కాపీ అందజేయాలని, సంబంధిత ఇసుక రవాణా వివరాలను గ్రామపంచాయతీ లోను, మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలోనూ నోటీస్ బోర్డులో ప్రదర్శింప చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి అనిల్ కుమార్, జనగామ డివిజన్ నీటిపారుదల అధికారి ప్రవీణ్, ఏడి మైన్స్ విజయ్ కుమార్, ఏడి గ్రౌండ్ వాటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్

### అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశాలు

జనగామ ఏప్రిల్ 25 మేజర్ న్యూస్: పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని రకాల వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించి ఏర్పాటు చేసిన 5 పోలింగ్ కేంద్రాల లో గల వసతులను జనగామ రిటర్నింగ్ అధికారి, ఖ్రుదేవరాయి కొమరయ్య తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ... ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నీడ కొరకు టెంట్, మంచినీరు, వైద్య సదుపాయాలు తదితర వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఓటరు సమాచార స్లిప్ ల పంపిణీ విధానాన్ని అడిగి తెలుసుకుంటూ, ఇంటింటికి బి.ఎల్.ఓ.లతో ఓటరు స్లిప్ లు పంపిణీ చేయించాలన్నారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కొమరయ్య, జనగామ తహసీల్దార్ వెంకన్న, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్

### అన్ని దానల్లో రక్తధానం గొప్పది: ఎస్ఐ సురేష్



కన్నాయిగూడెం, ఏప్రిల్ 25(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంకు చెందిన స్వరూప అనే రక్తహీనత మహిళకు అరుదుగా దొరికే అఆ పాజిటివ్ రక్తం అవసరం ఉంది అని ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ గ్రూప్ లో చూసి, కన్నాయిగూడెము ఎస్ఐ సురేష్ వెంటనే కన్నాయిగూడెం నుండి వచ్చి రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం చాలా గొప్పది అని, ఆరోగ్యం గా ఉన్న అందరూ రక్తదానం చెయ్యాలని అన్నారు. హాస్పిటల్ కు వచ్చే పేషంట్స్ కు రక్తం ఎలా సమాకురుస్తున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తదానం పై అవగాహనా కలిగించాలని బ్లడ్ డోనర్స్ కు సూచించారు.బ్లడ్ డోనర్స్ ఎస్ఐ సురేష్ ను శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ వహీద్, అకౌజు సతీష్, అజాస్,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మే 1 నుండి జూన్ 10 వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరం



పరకాల, ఏప్రిల్ 25, సూర్య న్యూస్: మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు బ్లాక్ బెల్ట్ 6వ డిగ్రీ, క్రియేటివ్ కరాటే డో వ్యవస్థాపకులు, సినియర్ కరాటే మాస్టర్ మాడ సంపత్ తెలిపారు. పరకాల పట్టణంలోని స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ప్రతి రోజు ఉదయం 5.30 నుండి 7 గంటల వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరకాలలో గత 33 సంవత్సరాల నుండి ఉచిత కరాటే శిక్షణ ఇస్తున్న సంస్థ క్రియేటివ్ కరాటే డో అన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ , ఫిట్నెస్, సింగిల్, డబుల్ నాన్ చాక్, స్టిక్, 4 సంవత్సరాల బాల బాలికలకు ప్రత్యేక శిక్షణ ఉంటుందని మాడ సంపత్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి

రాయపర్తి ఏప్రిల్ 25 (మేజర్ న్యూస్ సూర్య): రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లోని విక్రయించుకుని మద్దతు ధర పొంది కొనుగోలు కేంద్రాలనుసద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి కోరారు గురువారం మండలంలోని మైలారం రాగన్న గూడెం గ్రామాలలోని ఉన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారుల చేతిలో రైతులు మోసపోవద్దని ఉద్దేశంతోప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది అన్నారు కొనుగోలు కేంద్రాల్లో నిబంధనలకు లోబడి రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి అమ్ముకోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు రైతులకు ఆగస్టు 15 లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రతిపక్షాల మాటలను రైతులు నమ్మకూడదు అన్నారు ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి నాయకులు



గోవర్ధన్ రెడ్డి ప్రభాకర్ కృష్ణారెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ సన్నాహక సమావేశానికి తరలి వెళ్లిన తొర్రూర్ 9,10వ వార్డు నాయకులు

### కౌన్సిలర్ చకిలేల. అలివేణి నాగరాజు

### యువ నాయకులు చకిలలేల. మణిరాజ్

### 10వ వార్డ్ ఇంఛార్జ్ కర్ణే. నాగరాజు

తొర్రూర్ ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ (సూర్య): గురువారం సాయంత్రం 6 గంటలకు తొర్రూర్ లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పాలకుర్తి నియోజకవర్గ సన్నాక సమావేశానికి తోరూర్ పట్టణం 9, వ వార్డ్ పార్టీ ఆఫీసు నుండి 9 వార్డ్ కౌన్సిలర్ చకిలేల. అలివేణి నాగరాజు, మణిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు వార్డ్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి నిమ్మల శేఖర్ బండారి కిరణ్ , మారోజు. నరేశ్, పదో వార్డ్ ఇంచార్జ్ కర్నే నాగరాజు. 9 10 వార్డ్లకు సంబంధించిన భారత రాష్ట్ర సమితి కార్యకర్తలను తొర్రూర్ లో జరిగే సన్నాక సమావేశానికి సుమారు వందమంది తరలి వెళ్ళినారు. ఈ



సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీలు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని నియోజకవర్ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జులు పాల్గొనే కార్యక్రమానికి తరలి వెళ్ళినారు.



## పోలింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలి

### పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు

### బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ సూర్య: పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు, కమలాపురం, అజాం నగర్ లలో పోలింగ్ కేంద్రాలను గురువారంతనిఖీ చేసి అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ మాట్లాడుతూ గత పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు మౌలిక సదుపాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల వద్ద నీడ ఉండేవిధంగా టెంట్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం మరుగుదొడ్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనపడే విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులు, వయో వృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్ ఛైర్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు గ్రామస్థాయి నుండి ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్ట్రాంగ్ రూము వద్ద 24/7 సీఆర్పీఎఫ్ భద్రతా దళాల పటిష్ట నిఘా ఉండాలని అన్నారు. సి సి కెమెరాలను, విజటర్స్, సిబ్బంది విధుల రిజిస్టర్ పరిశీలించారు. జిల్లాకు విచ్చేసిన ఆమెకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకై చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా అబ్జర్వర్ కు క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి సంజీవరావు, ఆర్డిఓ మంగిలాల్, డిఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే ఇసుక సేకరణ

జనగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్: ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే ఇసుక సేకరణకు అనుమతులు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దేవాదుల ఎత్తిపోతల పథకం లో భాగంగా పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి చెక్ డ్యామ్ నుండి ఇసుకను సేకరించేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఇసుక కమిటీ సమావేశంలో నీటిపారుదల, మైన్స్ , భూగర్భ జల శాఖ, పంచాయతీ , గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు పాల్గొని ఇసుక సేకరణ పై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ గొల్లపల్లి చెక్ డ్యాం నుండి ఇసుక సేకరించనున్న విధానాన్ని మ్యాపు ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తి రిజర్వాయర్ పనులకు మాత్రమే ఇసుక సేకరణ జరగాలని, అందుకుగాను స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఇసుక తరలించే టిప్పర్ల వాహనాల ముందు భాగంలో బ్యానర్లు కట్టించాలని, జి.పి.ఎస్. ఏర్పాటు చేసి లైసెన్స్ కాపీ అందజేయాలని, సంబంధిత ఇసుక రవాణా వివరాలను గ్రామపంచాయతీ లోను, మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలోనూ నోటీస్ బోర్డులో ప్రదర్శింప చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి అనిల్ కుమార్, జనగామ డివిజన్ నీటిపారుదల అధికారి ప్రవీణ్, ఏడి మైన్స్ విజయ్ కుమార్,



ఏడి గ్రౌండ్ వాటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఇంటర్

# విద్యార్థిని ఆత్మహత్య

పెద్ద వంగర 25 సూర్య మేజర్ న్యూస్: చిట్యాల గ్రామం లో ఈరోజు ఇంటర్ రిజలట్స్ లో ఈదురు ప్రవళిక ఫెయిల్ అయింది ఫెయిల్ అయిన కారణంగా మనస్థాపానికి గుర్రై ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ది ఈదురు రాంనర్సయ్యకు ఇద్దరు కుమారులు ఒక ఒక కుమార్తె పెద్ద కుమారుని వయసు 19 సంవత్సరాలు విద్యార్థి కుమార్తె ప్రవళిక వయసు 16 సంవత్సరాలు విద్యార్థిని మహబూబాబాద్ లోనే సాంఘిక సంక్షేమ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ చదువుతుంది నిన్న అనగా ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి అతని కుమార్తె రెండు సబ్జెక్టులలో ఫెయిల్ అయినట్లు ఫలితాలు తనిఖీ చేసింది ఫెయిల్ అయినానని మనస్థాపానికి గుర్రై ఇంట్లో ఉరి వేసుకోని చనిపోవడం జరిగింది కుమార్తె ఫెయిల్ అయిన విషయం తెలుసుకొని తల్లిదండ్రులు ధైర్యం చెప్పి వ్యవసాయ పనులకు పొలాల దగ్గరికి వెళ్లిన తర్వాత దాదాపు 11 గంటల సమయంలో చీరతో ఉరి వేసుకున్న సమాచారం అందుకున్న వెంటనే తొరూరులోని సాయి మల్టీ హాస్పిటల్ కి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి ప్రవళిక మరణించినట్లు నిర్ధారించారు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తప్పడంతో మనస్థాపానికి గురైన కృంగిపోయి ఆత్మహత్యకు పాల్పడింది తన కుమార్తె మృతదేహానికి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు

## ట్యాలెంట్ అనేది ఏ ఒక్కరి సొత్తు కాదు: ఎస్ఐ రవి కుమార్



మంగపేట, ఏప్రిల్ 25, సూర్య(మేజర్ న్యూస్):ట్యాలెంట్ అనేది ఏ ఒక్కరి సొత్తు కాదని మంగపేట ఎస్ ఐ గోదరి రవి కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో ములుగు జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిన మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ కళాశాల ఆవరణలో సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఎస్ ఐ రవి కుమార్ హాజరై ప్రశంసా పత్రాలు మరియు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్యాలెంట్ ఆకర్షితమైన కార్పొరేట్ కాలేజీ యాడ్లలో, అద్దాల భవనాలలో, ఏసీ రూములలో, ఉండేది కాదని అన్నారు. విశాలమైన వాతావరణం కల్పించే ప్రతి ఒక్క కళాశాల గొప్ప ర్యాంకర్లను తయారుచేస్తుందని, మేధావులు తమ చుట్టు ఎటువంటి సౌకర్యాలు లేకున్నా, పట్టుదలతో చదివి దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని వాళ్ళందరూ ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలోనే చదివారని మనం ఎప్పటికీ మర్చిపోవద్దని వివరించారు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి ఒక్క విషయాన్ని విని శ్రద్ధతో చదువుకుంటే ఎంత ఉన్నతమైన ర్యాంక్ నైనా సాధించగలమని తెలిపారు. కారిక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా, బండపల్లి రవి, కార్యదర్శి ఆత్మకూరి సతీష్, ప్రచార కార్యదర్శి గగ్గూరి మహేష్, కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్, రోహిత్, రామ్మోహన్ మరియు కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ కురవి మండలాల పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు

### గుడంబాలు బెల్లమమ్మితే చాలా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరిక

మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 25,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల మహబూబాబాద్ కొరవి మండలాలలోని సుందరయ్య నగర్, భవాని నగర్ తండా, హనుమంతుని గడ్డ, పత్తిపాక, బాబు నాయక్ తండ, తాట్యా తండా, పెద్ద తండా, బంచరాయ్ తండా, సోమల తండా, సికింద్రాబాద్ తండా మరియు బోడగుట్ట తండాలలోని గుడుంబా స్థావరాలపై వరంగల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. నాగేందర్ రావు, డిపిఈవో మహబూబాబాద్ బి.కిరణ్ ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు నిర్వహించి 14 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది.ఇట్టి దాడుల్లో ఈ క్రింది వ్యక్తులపై కేసులు నమోదు చేసి సారాయి తదితర పదార్థాలను సీజ్ చేయడం జరిగింది.అరెస్టు చేయబడిన వారి వివరాలు1). గుగులోతు శాంతి ఖ/ా పెద్ద తండా.2). గుగులోతు కమ్లి ఖ/ా బంచరాయి తండా.3). లూనావత్ శ్రీను ఖ/ా బంచరాయి తండా.4). ఆవుల వెంకన్న ఖ/ా హనుమంతుని గడ్డ, మహబూబాబాద్.5). గాండ్ల సీవేరి ఖ/ా భవాని నగర్ తండా, మహబూబాబాద్.6). భూక్య మంగ్టి ఖ/ా సికింద్రాబాద్ తండా 7).బానోతు సోనా ఖ/ా సికింద్రాబాద్ తండా 8). వాంకుడోత్ హస్లీ ఖ/ా సోమ్లా తండా 9). బోడ మాళి ఖ/ా సోమ్లా తండా 10).కొర్ర రాణి ఖ/ా పూరి తండా. 11). గుగులోతు నందా ఖ/ా పెద్ద తండా ( ఇతనిపై బైండోవర్ ఉల్లంఘన కేసు కూడా నమోదు చేయడం జరిగింది ).సీజ్ చేసినటువంటి సారాయి



తదితర పదార్థాల వివరాలు 1). 76 లీటర్ల నాటు సారాయి 2). 250 కిలోల బెల్లం 3). 5100 లీటర్ల బెల్లం పానకం ( నేర స్థలంలోనే ధ్వంసం చేయడం జరిగింది ).ఇట్టి దాడుల్లో పాల్గొన్న అధికారులు 1). అసిస్టెంట్ కమిషనర్ ఆర్. నాగేంద్రరావు.2). జిల్లా ఎక్సైజ్ అధికారి బి కిరణ్,3).అఉఖి శ్రీనివాస్ రెడ్డి4). ఇఐ జి.చిరంజీవి 5). ఇఐ నాగేశ్వరరావు 6) ఇఐ బిక్షపతి 7) మరియు ఎస్ఐలు అశోక్, మౌనిక,కిరీటీలు పాల్గొన్నారు. ఇట్టి దాడుల్లో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ టీం, డిటిఎఫ్ మహబూబాబాద్ టీం,ఎస్ హెచ్ ఓ మహబూబాబాద్ మరియు ఎస్ హెచ్ ఓ గూడూరు టీంలు పాల్గొన్నారు.